
సాక్షి
రాజన్న సిరిసిల్ల

శనివారం, 11, మే, 2024



క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు



బోయినపల్లి: మండలంలోని స్తంభంపల్లికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు అక్కెనపెల్లి కరుణాకర్, మర్లపేటకు చెందిన గుడ్ల శ్రీనివాస్, వరదవెల్లికి చెందిన మందాల వరుణ్ తదితరులు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు కండువాలు కప్పి, ఆహ్వానించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పులి లక్ష్మీపతి, ఏనుగుల కనకయ్య, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పదవి నుంచి తొలగింపు

ఎల్లారెడ్డిపేట: పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని మండలానికి చెందిన నేవూరి దేవేందర్‌ను పార్టీ పదవి నుంచి తొలగిస్తూ బీజేపీ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీకి వ్యతిరేకంగా సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతుండటంతో జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఆదేశాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

బీజేపీ అధికార ప్రతినిధి పదవికి రాజీనామా

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేటకు చెందిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నేవూరి దేవేందర్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించారు. 30 ఏళ్లగా బీజేపీలో అంకితభావంతో పని చేశానన్నారు. కొంతమంది భూకబ్జాదారులు, ఇసుక, ల్యాండ్ మాఫియా పార్టీ పేరు చెప్పుకొని, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నిఖార్సయిన కార్యకర్తగా బీజేపీలో పని చేస్తానని పేర్కొన్నారు. ఎంపీ బండి సంజయ్‌కి ఎన్నిసార్లు ఫోన్ చేసినా అందుబాటులోకి రాలేదని తెలిపారు.

దంతవైద్య శిబిరం



తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండలంలోని గాలిపెల్లి పీహెచ్‌సీలో శుక్రవారం దంతవైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 70 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. డీఎంహెచ్‌వో సుమన్‌మోహన్‌రావు హాజరై, వైద్యులకు పలు సూచనలు చేశారు. అదనపు జిల్లా వైద్యాధికారి వసంతరావు, ప్రోగ్రాం ఆఫీసర్ నయీంజహా, వైద్యులు సారా, రమేశ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బీఎస్పీ నాయకుల ప్రచారం

వీర్నపల్లి: బీఎస్పీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి మారపెల్లి మొగిలయ్యను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. శుక్రజువారం గర్జనపల్లిలో బీఎస్పీ మండలశాఖ అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దోపిడీ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లను ఓడించాలని పిలుపునిచ్చారు.

జిల్లా జల వనరులను ఎత్తుకెళ్లిర్రు

- సిద్దిపేట జిల్లాను సస్యశ్యామలం చేసుకున్నరు..
- పదేళ్లలో కేటీఆర్ చేసిన అభివృద్ధి శూన్యం
- నేతన్నలు, నేరెళ్ల బాధితులకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి
- సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే.మహేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి, పక్కన నాయకులు

సిరిసిల్లటౌన్: జిల్లా జల వనరులను బీఆర్‌ఎస్ ప్రభుత్వ పెద్దలు కేసీఆర్, కేటీఆర్ ఎత్తుకెళ్లి, సిద్దిపేట జిల్లాను సస్యశ్యామలం చేసుకున్నారని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం సిరిసిల్లలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశం మాట్లాడారు. సిరిసిల్లకు ఓట్ల కోసం వస్తున్న మాజీ సీఎం కేసీఆర్ ఇక్కడి ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు జవాబు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లలో 9, 10, 11, 12 ప్యాకేజీ పనులకు కేవలం రూ.350 కోట్లు వెచ్చిస్తే జిల్లా వ్యాప్తంగా లక్ష ఎకరాలకు పైగా సాగు, తాగు నీరందేదన్నారు. కానీ, ఇక్కడ నిధులు ఇవ్వకుండా మెదక్ జిల్లాలోని కొండపోచమ్మ, మల్లన్నసాగర్, రంగనాయక ప్రాజెక్టులను పూర్తి చేసి, మిడ్‌మానేరు నీటిని దోచుకెళ్లి, నింపుకున్నారని మండిపడ్డారు. పదేళ్లు మంత్రిగా కేటీఆర్ సిరిసిల్లలో చేసిన అభివృద్ధి శూన్యమని పేర్కొన్నారు. జిల్లా నేతన్నలు, రైతుల నోట్లో మట్టికొట్టిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. గతేడాది బతుకమ్మ చీరలను తీసుకున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సరైన సమయంలో డబ్బులు ఎందుకు చెల్లించలేదో చెప్పాలన్నారు. గత ప్రభుత్వ పాపాలను తాము మోస్తూ.. రైతులు, నేతన్నలకు అండగా ఉంటున్నామన్నారు. గతంలో రూ.50 కోట్లు, తాజాగా రూ.100 కోట్ల బతుకమ్మ చీరల బకాయిలు, నేత కార్మికులకు యారన్ సబ్సిడీ రూ.9 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. త్వరలోనే పూర్తి బిల్లులు చెల్లిస్తుందన్నారు. టీపీసీసీ సభ్యుడు నాగుల సత్యనారాయణగౌడ్, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, నాయకులు బాలరాజు, దేవరాజు, లక్ష్మీనారాయణ, కల్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



మానాలలో ప్రచారం చేస్తున్న నిజామాబాద్ డీసీసీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి



ముస్తాబాద్‌లో కూలీలతో మాట్లాడుతున్న రాజేందర్‌రావు కుటుంబసభ్యులు

రుద్రంగి: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రుద్రంగి జెడ్పీటీసీ సభ్యుడు గట్ల మీనయ్య అన్నారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలో ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరీంనగర్ ఎంపీగా వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని కోరారు. నిజామాబాద్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని నిజామాబాద్ డీసీసీ అధ్యక్షుడు తీపిరెడ్డి మోహన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు మానాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శులు చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె లింగం, నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకులు..

బోయినపల్లి: కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు మద్దతుగా బోయినపల్లి మండలంలోని వెంకట్రావుపల్లి, కొత్తపేట, మల్లాపూర్, మాన్వాడ గ్రామాల్లో శుక్రవారం సీపీఐ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కొమురయ్య, వేల్పుల రామయ్య, లింగాల లక్ష్మణ్, రాజయ్య, మల్లేశం, రాములు, వెంకటేశ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

'వెలిచాల'ను గెలిపించాలి

కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని కోరుతూ వరదవెల్లి, బోయినపల్లి గ్రామాల్లో మహిళా కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని ఆయన కుటుంబసభ్యులు కోరారు. శుక్రవారం ముస్తాబాద్, మద్దికుంట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజేందర్‌రావు ఇద్దరు సోదరీమణులు ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. మద్దికుంటలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ కో–కన్వీనర్ చక్రధర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు గుండం నర్సయ్య, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్, నాయకులు గజ్జెల రాజు, కొండం రాజిరెడ్డి, యాదగిరిగౌడ్, పెద్దిగారి శ్రీనివాస్, తిరుపతి, దీటి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: స్థానిక మసీదులో ముస్లింలను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం కలిసి, ఓటు అభ్యర్థించారు. తమ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి తదితరులున్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ తంగళ్లపల్లి మండల శాఖ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. చేతి గుర్తుకు ఓటు వేసి, వెలిచాల రాజేందర్‌రావును ఎంపీగా గెలిపించాలని కోరారు. నాయకులు చుక్క రాజశేఖర్, పెద్దూరి తిరుపతి తదితరులున్నారు.

గంభీరావుపేట: కాంగ్రెస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కో–ఇన్‌చార్జి కొండూరు గాంధీబాబు అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండలంలో ప్రచారం నిర్వహించారు. ఎంపీగా పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని కోరారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అభివృద్ధిలో పరుగులు తీయవచ్చన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు ఆయనను సన్మానించారు.

అత్తింటి ఎదుట వివాహిత నిరసన



అత్తింటి ఎదుట పాపతో జ్యోత్స్న

తంగళ్లపల్లి: ఓ వివాహిత తన అత్తింటి ఎదుట నిరసన తెలిపిన ఘటన తంగళ్లపల్లి మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితురాలి వివరాల ప్రకారం.. గంభీరావుపేట మండలంలోని లింగన్నపేటకు చెందిన జ్యోత్స్న, తంగళ్లపల్లికి చెందిన కోడం అజయ్ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరికి ఒక పాప ఉంది. అయితే, భర్త తనను పట్టించుకోవడం లేదని జ్యోత్స్న ఆవేదన వ్యక్తం చేసింది. అత్తింటికి వస్తే తాళం వేసి, ఉందని వాపోయింది. కాగా, ఈ విషయమై ఇప్పటికే పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదైనట్లు తెలిసింది.

శంకర జయంతి వేడుకలు



వేములవాడ: రాజన్న ఆలయంలో శంకర జయంతి వేడుకలు రెండోరోజు శుక్రవారం కొనసాగాయి. స్వామివారి అద్దాల మంటపంలో స్థానాచార్యుడు భీమాశంకరశర్మ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎన్గల్ హైస్కూల్లో సమ్మర్ క్యాంప్ ప్రారంభం



స్పోకెన్ ఇంగ్లిష్ బోధిస్తున్న టీచర్ రమేశ్

చందుర్తి: మండలంలోని ఎన్గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత సమ్మర్ క్యాంప్‌ను శుక్రవారం ప్రారంభించినట్లు హెచ్‌ఎం సునీతారాణి తెలిపారు. స్పోకెన్ ఇంగ్లిష్‌లో కన్నం రమేశ్, కాలిగ్రఫీలో ఒడ్నాల సత్యనారాయణ, బేసిక్ మ్యాథమేటిక్స్‌లో ఎడ్ల కృష్ణ, చైతన్య, కంప్యూటర్ బేసిక్స్‌లో గడ్డం శివసాయి, శాస్త్రీయ జానపద నృత్యాల్లో సునగొండ శ్రీనివాస్, శ్రీరామోజు నరేందర్, ఆటల్లో లక్ష్మీనారాయణ ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారని పేర్కొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి



తంగళ్లపల్లి: మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, రెండు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న జిల్లెల్ల, నేరెళ్ల, రామచంద్రాపూర్, సారంపల్లి గ్రామాల్లో ఎస్సై సుధాకర్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం కవాతు నిర్వహించారు. మండలంలో 35 పోలింగ్ ప్రదేశాల్లో 50 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. పార్టీల నాయకులు, ప్రజలు ఎన్నికల నియామవళి పాటించాలన్నారు. ఏఎస్సై చంద్రమౌళి, హెడ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు వేయాలి


ముస్తాబాద్: స్వేచ్ఛగా ఓటు వేయాలని ముస్తాబాద్ ఎస్సై శేఖర్‌రెడ్డి కోరారు. ఎన్నికల కోడ్, 144 సెక్షన్ అమలులో ఉన్నందున పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు గుమిగూడవద్దన్నారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్లకు అనుమతి లేదన్నారు. కొత్త వ్యక్తులు, అపరిచితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు.

పోలీసుల అదుపులో ముగ్గురు యువకులు?

- ఠాణా నుంచి పరారైన గంజాయి కేసు నిందితుడితో వీరికి సంబంధం!

చందుర్తి: గంజాయి కేసు నిందితుడు చందుర్తి ఠాణా నుంచి పరారైన 10 రోజులవుతున్నా ఆచూకీ తెలియలేదు.. అయితే, అతనితో సంబంధం ఉన్న ముగ్గురు యువకులను పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. బోయినపల్లి మండలంలోని గర్షకుర్తికి చెందిన వ్యక్తి చందుర్తి మండలంలోని మర్రిగడ్డ శివారులో గంజాయితో పట్టుబడి, గత నెల 29న రాత్రి పోలీసుల కళ్లుగప్పి, ఠాణా నుంచి పరారైన విషయం విధితమే. అతను నర్సింగపూర్‌కు చెందిన తన బంధువులు ఇంట్లో భోజనం చేసి, అక్కడే నిద్రించి, తెల్లవారుజామున వెళ్లిపోయాడన్న విషయం తెలిసి, పోలీసులు అవాక్కయ్యారు. అతనితో సంబంధం ఉన్న ముగ్గురు యువకులను ఫోన్‌కాల్ డాటా ఆధారంగా అదుపులోకి తీసుకొని, విచారణ చేపడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గంజాయితో పట్టుబడిన వ్యక్తిపై పలు పోలీస్‌స్టేషన్లలో 8 కేసులు ఉన్నట్లు సమాచారం.

శతాధిక వృద్ధుడి మృతి



నర్సయ్య (ఫైల్)

కోనరావుపేట: నిమ్మపల్లికి చెందిన విక్కుర్తి నర్సయ్య(104) శుక్రవారం మృతి చెందాడు. గ్రామంలో ఈయనే అత్యధిక వయస్కు డని గ్రామస్తులు పేర్కొన్నారు. వృద్ధాప్యం కారణంగా చనిపోయాడన్నారు. మృతుడికి భార్య నర్సవ్వ, కుమారులు హన్మాండ్లు, రాందాస్, కూతుళ్లు గంగమణి, ఊర్మిళ ఉన్నారు.

వ్యవసాయ బావిలో పడి వ్యక్తి ..

ఎల్లారెడ్డిపేట: మండలంలోని తిమ్మాపూర్‌కు చెందిన గడ్డి రమేశ్ బావిలో పడి మృతిచెందాడు. ఈనెల 8న సాయంత్రం బయటకు వెళ్లిన రమేశ్ రాత్రి ఇంటికి రాలేదు. గురువారం రాత్రి ఇంటికి సమీపంలోని వ్యవసాయ బావిలో శవమై తేలాడు. మృతుడి భార్య స్వప్న ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

బైక్ పైనుంచి పడి, యువకుడికి తీవ్ర గాయాలు

చందుర్తి: బైక్ పైనుంచి పడి, ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. చందుర్తి మండలంలోని జోగాపూర్‌కు చెందిన బైరి శేషాద్రి శుక్రవారం పనిమీద తన బైక్‌పై వేములవాడ పట్టణానికి వెళ్లాడు. రాత్రి తిరిగి వస్తుండగా మర్రిగడ్డ శివారులోని ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మూలమలుపు వద్ద వాహనం అదుపుతప్పడంతో కింద పడ్డాడు. ఈ ఘటనలో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో వేములవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

మూడు మండలాల్లో చిరుజల్లులు

సిరిసిల్ల: జిల్లాలోని మూడు మండలాల్లో శుక్రవారం చిరుజల్లులు పడ్డాయి. రుద్రంగిలో 5.0, ముస్తాబాద్‌లో 1.6, వేములవాడ రూరల్‌లో 0.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. మిగతా మండలాల్లో ఆకాశం మేఘావృతమైనా.. పెద్దగా వర్షం పడలేదు.

బసవేశ్వర జయంతి

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో బసవేశ్వర 891వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. మండల అధ్యక్షుడు చిట్టి శ్యామ్‌కుమార్, ఉపాధ్యక్షుడు భూమయ్య, సభ్యులున్నారు.

చక్కెర పంపిణీ పునరుద్ధరించాలి

సిరిసిల్లటౌన్: రేషన్ దుకాణాల్లో చక్కెర పంపిణీని పునరుద్ధరించాలని సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్ కోరారు. శుక్రవారం ఆయన సిరిసిల్ల పట్టణంలో మాట్లాడారు. గతంలో సిరిసిల్లలో నేత కార్మికుల ఆత్మహత్యల నేపథ్యంలో అప్పటి ప్రభుత్వం ఐఎఫ్‌ఎస్‌సీ కార్డులు మంజూరు చేసిందన్నారు. వారితోపాటు ఏఎఫ్‌ఎస్‌సీ కార్డుదారులందరికీ చక్కెర పంపిణీ చేయాలని కోరారు.

ఆలయంలో చోరీ

తంగళ్లపల్లి: మండెపల్లి మైలారం మల్లన్న ఆలయంలో గురువారం రాత్రి చోరీ జరిగిందని గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం ఉదయం పరిశీలించగా తాళాలు పగులగొట్టి ఉన్నాయన్నారు. రూ.20 వేల విలువైన గంటలు, స్వామివారి ప్రతిమలను దొంగలు ఎత్తుకెళ్లారన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'బండి'ని భారీ మెజార్టీతో గెలిపించాలి



చందుర్తి: కండువా కప్పుతున్న బండి సంజయ్



పదిరలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

ఎల్లారెడ్డిపేట: కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండలంలోని పదిర, ఎల్లారెడ్డిపేట, వెంకటాపూర్, రాచర్లగొల్లపల్లి, అల్మాస్‌పూర్, దుమాల, నారాయణపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కరపత్రాలను పంపిణీ చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు నంది నరేశ్, మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు రేపాక రామచంద్రం, నాయకులు కంచర్ల పర్శరాములు, చల్ల సత్యంరెడ్డి, ఎలేందర్, బోనాల సాయికుమార్, కోనేటి సాయిలు, మద్దుల బుగ్గారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: సంకెపల్లి, ఆరెపల్లి గ్రామాల్లో ఎంపీటీసీ సభ్యురాలు బుర్ర లహరిక శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతిఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌ని భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

చందుర్తి: మండలంలోని కొత్తపేట మాజీ సర్పంచ్ పిట్టల లాస్య బీఆర్‌ఎస్ పార్టీని వీడి, శుక్రవారం బీజేపీలో చేరారు. ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ఆమెకు కండువా కప్పి, ఆహ్వానించారు. నాయకులు మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్, పోంచెట్టి రాకేశ్, సిర్రం తిరుపతి తదితరులున్నారు.

కేంద్రంలో మళ్లీ బీజేపీదే అధికారం

గంభీరావుపేట: కేంద్రంలో మళ్లీ బీజేపీదే అధికారమని ఆ పార్టీ గంభీరావుపేట మండలశాఖ అధ్యక్షుడు గంట అశోక్ అన్నారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ గ్యారంటీలను ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని, పదేళ్ల పాలనలో దేశంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ప్రజా సంక్షేమం కోసం పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కానాపురం లక్ష్మణ్, మంగళి చంద్రమౌళి, బీజేపీ నాయకులు స్వామి, రాజు, నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకులు..

ముస్తాబాద్: ఎస్సీ రిజర్వేషన్లు బీజేపీతోనే సాధ్యమని, ఆ పార్టీ ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా కో–కన్వీనర్ పి.భీష్కుమార్ అన్నారు. ముస్తాబాద్, బందనకల్ గ్రామాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు ఎస్సీలను ఓటు బ్యాంకుగానే చూశాయని ఆరోపించారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించి, ప్రధాని మోదీకి మద్దతుగా నిలవాలని కోరారు. నాయకులు భిక్షపతి, లక్ష్మణ్, చంద్రమౌళి, రమేశ్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ రోడ్ షోకు వెళ్లిన నాయకులు



గంభీరావుపేట: తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

వీర్నపల్లి: మండలంలోని అన్ని గ్రామాల నుంచి శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షోకు నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. మాజీ ఎంపీ వినోద్‌కుమార్ దత్తత గ్రామమైన వీర్నపల్లి నుంచి సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ బోయిని రవి ఆధ్వర్యంలో వెళ్లారు. గ్రామాన్ని ఆయన అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు.

గంభీరావుపేట: సిరిసిల్లలో శుక్రవారం నిర్వహించిన మాజీ సీఎం కేసీఆర్ రోడ్ షో కార్యక్రమానికి గంభీరావుపేట మండలం నుంచి బీఆర్‌ఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు నేతృత్వంలో మండలంలోని వివిధ గ్రామాల నాయకులు వెళ్లారు.

బాధిత కుటుంబాలకు కేటీఆర్ పరామర్శ



తాడూర్‌లో పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కేటీఆర్

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్ల గొల్లపల్లి బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సురేశ్ తల్లి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తండ్రి, వెంచర్ల నారాయణ తండ్రి మృతి చెందగా బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే కేటీఆర్ శుక్రవారం పరామర్శించారు. అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం నారాయణపూర్ ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జెడ్పీటీసీ సభ్యుడు లక్ష్మణ్‌రావు, ఎంపీపీ రేణుక, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్ కృష్ణారెడ్డి తదితరులున్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని తాడూర్ మాజీ సర్పంచ్ సురభి సరిత–నవీన్‌రావు దంపతులను బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ శుక్రవారం పరామర్శించారు. ఇటీవల నవీన్‌రావు తండ్రి మృతిచెందగా బాధిత కుటుంబసభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయం




హరిదాస్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ కరీంనగర్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ గెలుపు ఖాయమని జెడ్పీటీసీ సభ్యుడు చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్‌నగర్, పదిర, దుమాల, రాచర్లగొల్లపల్లి, రాచర్లబొప్పాపూర్ గ్రామాల్లో శుక్రవారం వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీగా ఆయన ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అలాంటి వ్యక్తిని మరోసారి గెలిపించుకోవాలని కోరారు. నాయకులు వరుస కృష్ణహరి, గుండారపు కృష్ణారెడ్డి, కొండ రమేశ్‌గౌడ్, గుల్లపల్లి నర్సింహారెడ్డి, అందె సుభాష్, పాశం దేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ ఎంఈవో సస్పెన్షన్

సిరిసిల్ల ఎడ్యుకేషన్: ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన గెజిటెడ్ హెడ్మాస్టర్, వేములవాడ మండల విద్యాధికారి బన్నాజీని సస్పెండ్ చేస్తూ ఆర్జేడీ సత్యనారాయణరెడ్డి ఉత్తర్వులు ఇచ్చారు. ఎన్నికల కోడ్ అతిక్రమించి ఇల్లంతకుంట ఎంపీపీతో సన్మానం పొందారని, దీంతో క్రమశిక్షణ చర్యల కింద సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. క్రమశిక్షణ చర్యలో అమలవుతున్న సందర్భంలో జిల్లాను వదిలి వెళ్లరాదని స్పష్టం చేశారు. ఈ నెల 2న ఇల్లంతకుంట మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయగా కోరం లేక సమావేశం వాయిదా పడింది. మండల పరిషత్ సభ్యులకు ఇదే చివరి సమావేశం కావడంతో ఎంఈవో బన్నాజీని సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం లో పాల్గొనడంతో ఎన్నికల కోడ ఉల్లంఘించారన్న అభియోగంతో సస్పెన్షన్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

హరితహారం మొక్కలు దగ్ధం



కాలిపోయిన మొక్కలు

ముస్తాబాద్: రైతులు వరి కొయ్యకాళ్లను కాల్చడం మొక్కలకు శాపంగా మారింది. హరితహారం పథకంలో వ్యయ ప్రయాసలకోర్చి నాటిన మొక్కలు కాలి బూడిదవుతున్నాయి. ముస్తాబాద్ మండలంలోని పోతుగల్‌లో రోడ్డుకిరువైపులా మూడేళ్ల క్రితం నాటిన మొక్కలు ఎదిగాయి. ఈ క్రమంలో రైతులు రెండు రోజుల క్రితం పొలాల్లో కొయ్యకాళ్లను కాల్చారు. ఆ మంటలకు హరితహారం మొక్కలు కూడా దగ్ధమయ్యాయి. ప్రతి సీజన్‌లోనూ ఇలాగే జరుగుతోందని, పంచాయతీ అధికారులు ఈ విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని పర్యావరణ ప్రేమికులు ఆరోపిస్తున్నారు.

విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

బోయినపల్లి: పోలింగ్ ముగిసే వరకు విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సెస్ ఎండీ సూర్యచందర్‌రావు ఆదేశించారు. బోయినపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం స్థానిక సెస్ సిబ్బందితో ఎన్నికల ప్రత్యేక రివ్యూ నిర్వహించారు. కేటాయించిన గ్రామాల్లో అందుబాటులో ఉండాలన్నారు. ఎన్నికల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఆయన వెంట ఏడీఈ శ్రీధర్, ఏఈ ప్రశాంత్ తదితరులున్నారు.

'మోడల్' ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలు

వీర్నపల్లి: 2024–2025 విద్యాసంవత్సరానికి గానూ వీర్నపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని ప్రిన్సిపాల్ విశ్వనాథం తెలిపారు. నాలుగు కోర్సుల్లో ప్రవేశానికి శుక్రవారం నుంచే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని, ఈ నెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యాబోధన ఇంగ్లిష్ మీడియంలో ఉంటుందని, ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ కోర్సుల్లో 40 చొప్పున సీట్లు ఉన్నాయని తెలిపారు. 100 మంది అమ్మాయిలకు హాస్టల్ వసతి ఉందని పేర్కొన్నారు.

సాక్షి
రాజన్న సిరిసిల్ల
3
శనివారం । 11 । మే । 2024


నేతన్నచౌక్‌లో కేసీఆర్ బస్సుకు స్వాగతం పలుకుతున్న పార్టీ నాయకులు, ప్రజలు

న్యూస్‌రీల్

సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం



సిరిసిల్లటౌన్: రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్ల వస్త్రప రిశ్రమకు బకాయిలు విడుదల చేయడంతో నేతన్నలు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక గాంధీ చౌక్‌లో శుక్రవారం వస్త్రపరిశ్రమ, అనుబంధ రంగాలు జేఏసీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిల్లో గతంలో రూ.50కోట్లు, ప్రస్తుతం మరో రూ.100 కోట్లు, నేతకార్మికులకు యారన్ సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. సిరిసిల్ల నేతన్నలపై ప్రేమ చూపుతున్న కాంగ్రెస్‌ను పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. నిధుల విడుదలకు కృషి చేసినందుకు మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్‌గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు గోలి వెంకటరమణ, పంతం రవి, మండల సత్యం, వెల్దండి దేవదాసు, గోవిందు రవి, బూట్ల నవీన్, బండారి అశోక్, వెల్దండి శంకర్, పిస్క మధు, గౌడ రాజు పాల్గొన్నారు.

ఓటింగ్ శాతాన్ని యాప్‌లో నమోదు చేయాలి

సిరిసిల్ల: ఓటింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ రూపొందించిన యాప్‌లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యానాయక్ సూచించారు. కలెక్టరేట్‌లో సెక్టార్ ఆఫీసర్స్‌కు సీఈవో తెలంగాణ రూపొందించిన టీ-టీయారా యాప్‌పై శుక్రవారం అవగాహన కల్పించారు. యాప్ డౌన్‌లోడ్ విధానం, దానిలో వివరాలు నమోదు చేసే పద్ధతిపై వివరించారు. సెక్టార్ ఆఫీసర్స్ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఎంత ఓటింగ్ శాతం నమోదైందో తెలుసుకొని, దానిలో అప్‌లోడ్ చేయాలని కోరారు. యాప్ వినియోగం, వివరాల నమోదు, మిగితా అంశాలను నోడల్ అధికారి మొహమ్మద్ రఫీ తెలిపారు. వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, సీపీవో శ్రీనివాసాచారి, తదితరులు పాల్గొన్నారు.

ఓటు మరువద్దు..



సిరిసిల్ల: ఓటు మరవద్దని, నిర్లక్ష్యం చేయొద్దని స్వీప్ నోడల్ అధికారి గొట్టె శ్రీనివాస్ కోరారు. సిరిసిల్ల, వేములవాడ బస్టాండుల్లో శుక్రవారం ఓటరు అవగాహన సదస్సులు నిర్వహించారు. కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందంతో అవగాహన కల్పించారు. ఈనెల 13న లోక్‌సభ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. 'ఐ ఓటు ఫర్ ష్యూర్' 'ఓటుహక్కు నా బాధ్యత' అనే అంశంపై కళాకారులు పాటలు పాడారు. కళాకారులు పొత్తూరి రాజు, గడ్డం దేవయ్య, పూడూరి సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, సిరిసిల్లలో జరిగిన ప్రదర్శనలో కళాకారులు ఎడమల శ్రీధర్‌రెడ్డి, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, గుగ్గిళ్ల పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం



ముస్తాబాద్(సిరిసిల్ల): మండలంలో అకాల వర్షాలు అన్నదాతలను వెంటాడుతున్నాయి. శుక్రవారం కురిసిన వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. ముస్తాబాద్, పోతుగల్, గూడెం, తెర్లుమద్ది కేంద్రాల్లోని ధాన్యం రాశులు తడిసిపోయాయి. రైతులు టార్పాలిన్లు, కవర్లు కప్పేందుకు ఇబ్బందులు పడ్డారు. బందనకల్, వెంకయ్యకుంట, మోహినికుంటల్లో మామిడితోటలకు నష్టం జరిగింది.

విత్తనాల షాపుల తనిఖీలకు టాస్క్‌ఫోర్స్ బృందం

సిరిసిల్ల: జిల్లాలో నకిలీ విత్తనాలను గుర్తించేందుకు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేసేందుకు టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ శుక్రవారం తెలిపారు. ఈ బృందంలో ఎల్లారెడ్డిపేట ఏవో చాడ భూమిరెడ్డి(72888 94139), సీసీఎస్ ఎస్సై ఎం.రవీందర్‌నాయుడు(87125 80425, 94412 07997), సీడ్ సర్టిఫికేషన్ అధికారి కె.నాగరాజు(72888 79672) ఉన్నారని వివరించారు. జిల్లాలో ఎక్కడైనా పత్తి విత్తనాలు లైసెన్స్ ఉన్న డీలర్ కాకుండా ఇతరులు విక్రయిస్తే టాస్క్ ఫోర్స్ బృందానికి సమాచారం ఇవ్వాలని కోరారు.

- గోదావరి నీళ్లు రావాలన్నా.. వినోద్‌కుమార్‌ను గెలిపించాలె..
- మన హక్కులు కాపాడుకోవాలంటే.. బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించాలె..
- వస్త్రోత్పత్తి ఆర్డర్లు ఎందుకు ఇస్తలేరో చెప్పాలె..
- ఇంకా మూడు రోజుల సమయం ఉన్నది ఆలోచించి ఓట్లు వేయాలె..
- సిరిసిల్ల రోడ్ షోలో బీఆర్‌ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు
- నేతన్నచౌక్ గులాబీమయం
- గులాబీ బాస్‌కు నీరా'జనం'

సిరిసిల్ల జిల్లా ఉండాల్నా.. వద్దా?

సిరిసిల్ల: 'దేవుని పేరుమీద ఉండాలని రాజన్నసిరిసిల్ల జిల్లాను చేసుకున్నాం. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి సిరిసిల్ల జిల్లాను తీసేస్తా అంటుండు.. జిల్లా ఉండాల్నా వద్దా..?' అని బీఆర్‌ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు ప్రశ్నించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి నేతన్నచౌక్‌లో రోడ్ షోలో ప్రసంగించారు. రాజన్నసిరిసిల్ల జిల్లా ఉండాలంటే.. వినోద్‌కుమార్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. గోదావరి నీళ్ల నర్మాల ఎగువమానేరుకు, మధ్యమానేరుకు రావాలన్నా.. మన హక్కులు కాపాడుకోవాలంటే.. బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. మొన్ననే ప్రధాని నరేంద్రమోదీ వేములవాడకు వచ్చిండు.. దేవస్థానాన్ని బాగుచేస్తానని, ఒక్క మాటనన్నా చెప్పిండా.. అని ప్రశ్నించారు. 'సిరిసిల్ల చేనేత కార్మికులకు రూ.371కోట్లు బకాయిలు ఉన్నాయి.. ఈ ప్రభుత్వం కట్టమంటే కట్టకుండా నేతకార్మికులను పాపడాలు, నిరోధ్‌లు అమ్ముకోండంటే.. కోపం వచ్చి నేనోటి అంటే.. నా మీద 48 గంటల నిషేధం పెట్టారు..' కేసీఆర్ వివరించారు. తెలంగాణ రాక ముందు సిరిసిల్లలో నేతన్నల ఆత్మహత్యలు చూసి చలించి రూ.50లక్షలను తమ పార్టీ పరంగా తెచ్చి ఆదుకున్న విషయాన్ని గుర్తు చేశారు. నేతన్నల బతుకులు మార్చేందుకు బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫాల ఆర్డర్లు ఇచ్చినం.. మరీ ఇప్పుడు అవన్నీ ఎటుపాయే అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్ల నేతన్నలకు ఎందుకు వస్త్రోత్పత్తి ఆర్డర్లు ఇవ్వదని అడిగారు. నేతకార్మికులు అంటే.. అంత అలుసా అని ప్రశ్నించారు. పని లేక కార్మికులు ఇబ్బందులు పడుతుంటే.. ఆర్డర్లు ఇవ్వకుండా.. బకాయిలు ఇవ్వకుండా కార్మికుల బతుకులతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

చర్చించి ఓటు వేయాలే...

ఇప్పుడు కీలక సమయమని, ఇంకా మూడు రోజుల సమయం ఉందని.. ఇంటికెళ్లి మీరంతా చర్చించి ఓటు వేయాలే.. అని కేసీఆర్ కోరారు. మరమగ్గాలు(పవర్‌లూమ్స్) బంద్ అయిపోయి, కార్మికుల ఆత్మహత్యలు మళ్లీ మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల కవులు, రచయితలు, మేధావులకు నిలయని, పెద్దింటి అశోక్‌కుమార్ లాంటి రచయితలు ఉన్నారని, అందరూ ఆలోచించి ఓటు వేయాలని కోరారు. రైతుభరోసా ఎటుపాయే.. ధాన్యం కొంటలేరు.. కాంగ్రెస్ పాలనలో ఎన్ని గోసలు పడుతున్నమో.. మీరే చూస్తున్నారన్నారు. తెలంగాణ కోసం రాజీనామా చేస్తే.. రెండు లక్షల మెజార్టీ ఇచ్చి ఉద్యమాన్ని నిలబెట్టారని, ఈ కీలక సమయంలో అండగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కె.తారక రామారావు, ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ అరుణ, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, వుచ్చిడి మోహన్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమా, వేములవాడ బీఆర్‌ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీ నర్సింహారావు, మున్సిపల్ చైర్‌పర్సన్లు జిందం కళాచక్రపాణి, రామతీర్థపు మాధవి, బీఆర్‌ఎస్ నాయకులు గూడూరి ప్రవీణ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, సింగిల్‌విండో చైర్మన్లు, వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.


బిల్డింగ్‌పైకి ఎక్కి కేసీఆర్ ప్రసంగం వింటున్న ప్రజలు


అభివాదం చేస్తున్న కేసీఆర్, వినోద్‌కుమార్, కేటీఆర్

గులాబీ బాస్‌కు నీరా'జనం'

సిరిసిల్ల కొత్త చెరువు కట్ట నుంచి జనం కేసీఆర్‌కు నీరాజనం పలికారు. బస్సుయాత్రలో భాగంగా శుక్రవారం 7 గంటలకు సిరిసిల్ల నేతన్న చౌక్‌కు కేసీఆర్ చేరుకున్నారు. కేసీఆర్ ప్రసంగిస్తుండగా.. జనం అరుపులు కేకలు రావడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ కట్టడి చేశారు. కేసీఆర్ ప్రసంగం ముగించే దశలో సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కలుగజేసుకుని జిల్లాను రద్దు చేసే అంశాన్ని గుర్తు చేశారు. దీంతో కేసీఆర్ జిల్లా ఉండాలా.. వద్దా అంటూ.. జనాన్ని ప్రశ్నించగా.. ఉండాలే అని జనం నుంచి స్పందన వచ్చింది. మాట్ల తిరుపతి, శిరీష కళాకారుల పాట, ఆటలు అలరించాయి. వెయ్యి మంది కళాకారులు వీధుల్లో కవాతు నిర్వహించారు. కళాకారులు బోనాలు ఎత్తుకుని, బతుకమ్మలతో, డప్పు వాయిద్యాలు ఆకట్టుకున్నాయి.

గులాబీ శ్రేణుల్లో జోష్

బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ రోడ్ షో సిరిసిల్లలో సక్సెస్ కావడంతో గులాబీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నిండింది.


మంగళహారతులో మహిళా నాయకులు


డప్పు కళాకారుల ప్రదర్శన

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనురాగ్ జయంతి

సిరిసిల్ల: లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సూచించారు. హైదరాబాద్ నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గడువు ముగిసిందని, పోస్టల్ బ్యాలెట్లను ఎక్స్‌చేంజ్ చేసుకొని, 12వ తేదీ నాటికి రిపోర్ట్ అందజేసి, స్ట్రాంగ్ రూములకు తరలించాలని సూచించారు.

48 గంటల ముందే ప్రచారం బంద్

పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్ ప్రారంభమవుతుందని తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా కట్టుదిట్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. సరిహద్దుల వద్ద భద్రత పెంచాలని సూచించారు.

సిబ్బందికి వసతులు కల్పించాలి

పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద సిబ్బంది వసతులు కల్పించాలని సూచించారు. పోలింగ్ బృందాలకు ఎన్నికల సామగ్రి అందజేసి వాహనాల ద్వారా కేంద్రాలకు మే 12వ తేదీ సాయంత్రం నాటికి చేరుకోవాలన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మహిళా, దివ్యాంగులు, మోడల్, యూత్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్లు పి.గౌతమి, ఎన్.ఖీమ్యానాయక్, జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం పాల్గొన్నారు.

పోలింగ్ శాతం పెంచాలి


సీసీ కెమెరా ఫుటేజీ పరిశీలిస్తున్న పరిశీలకులు అమిత్ కటారియా, కలెక్టర్ అనురాగ్ జయంతి

జిల్లాలో పోలింగ్‌శాతం పెంచాలని కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు అమిత్ కటారియా పేర్కొన్నారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్లలో పోలింగ్ కేంద్రాలను, సిరిసిల్ల జూనియర్ కాలేజీలో స్ట్రాంగ్‌రూమ్‌ను, వేములవాడ జెడ్పీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఈవీఎం యంత్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతితో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఎన్నికల సాధారణ పరిశీలకుడు అమిత్ కటారియా మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు సదుపాయాలు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద టెంట్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు ఉండేలా చూడాలన్నారు. వికలాంగులు, వయోవృద్ధుల కోసం ప్రతీ పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు, వీల్‌చైర్స్ అందుబాటులో ఉంచాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయాలని, ప్రతీ పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అంతకుముందు కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్, ఎంసీఎంసీ మీడియా సెంటర్లను పరిశీలించారు. అదనపు కలెక్టర్ పి.గౌతమి, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు ఎల్.రమేశ్, రాజేశ్వర్, డీపీఆర్వో వి.శ్రీధర్ పాల్గొన్నారు.

రాజన్న సేవలో ప్రముఖులు



వేములవాడ: రాజన్నను ఎస్బీఐ డీజీఎం వివేక్ జైస్వాల్, సినీ దర్శకుడు ఎల్దండి వేణు లు శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం అవకాశం కల్పించారు. అనంతరం వేదోక్త ఆశీర్వచనం గావించారు. ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు, ప్రొటోకాల్ పర్యవేక్షకులు శ్రీరాములు, ఎస్బీఐ ఆర్ఎం వెంకటేశ్, స్థానిక బ్రాంచ్ మేనేజర్ సుబ్బారావు పాల్గొన్నారు.

వీర్నపల్లి మోడల్‌స్కూల్‌లో డీఎస్పీ విచారణ

వీర్నపల్లి(సిరిసిల్ల): వీర్నపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శుక్రవారం డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి విచారణ చేశారు. గత నెల 18న సమస్యలతోపాటు నిధుల వివరాలను విద్యార్థి సంఘం నాయకుడు హరీశ్ ప్రిన్సిపాల్‌ను నిలదీశాడు. దీనికి కోపోద్రిక్తుడైన ప్రిన్సిపాల్ హరీశ్‌ను ఇష్టం వచ్చినట్లు మాట్లాడాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం విచారణ చేపట్టారు.

బీజేపీ, బీఆర్‌ఎస్‌లను నమ్మే పరిస్థితి లేదు

- కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించండి
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడఅర్బన్/కోనరావుపేట(వేములవాడ): బీజేపీ, బీఆర్‌ఎస్ అభ్యర్థులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మండలం మారుపాక, చంద్రగిరి, కోనరావుపేట మండలం మల్కపేట, నాగారం, పల్లిమక్త, కనగర్తి, వెంకట్రావుపేట, కొండాపూర్, మంగళ్లపల్లి, సుద్దాల గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కొక్కటిగా హామీలను అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్‌ను పక్కన పెట్టినట్లుగా.. బీజేపీని కూడా పక్కన పెట్టాలని కోరారు. కేసీఆర్‌కు అధికారం పోగానే ప్రజలు గుర్తుకొచ్చి బస్సుయాత్ర పేరుతో వస్తున్నారన్నారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో బీసీబంధు బీఆర్‌ఎస్ బంధు అయ్యిందని విమర్శించారు. దళితబంధు, ఇంటికో ఉద్యోగం, ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదన్నారు. వేములవాడ నియోజకవర్గం పరిధిలో 3,500 ఇళ్లు మంజూరయ్యాయని, ఇల్లు లేని ప్రతి ఒక్కరికి అందిస్తామన్నారు. ఆగస్టు 15వ తేదీలోపు రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. నాయకులు పిల్లి కనకయ్య, షేక్ ఫిరోజ్‌పాషా, కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, కచ్చకాయల ఎల్లయ్య, చేపూరి గంగాధర్, తాళ్లపెల్లి ప్రభాకర్, బొర్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి


ఫ్లాగ్‌మార్చ్‌లో ఎస్పీ అఖిల్ మహాజన్, అధికారులు, సాయుధ బలగాలు

- సోషల్‌మీడియాలో విద్వేష పోస్టులు పెట్టొద్దు
- 1500 మందితో బందోబస్తు
- ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్లక్రైం/కోనరావుపేట/బోయినపల్లి/గంభీరావుపేట/ఎల్లారెడ్డిపేట/వేములవాడరూరల్: స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలని ఎస్పీ అఖిల్‌మహాజన్ కోరారు. ఓటుహక్కు వినియోగంలో భయపడొద్దని తామున్నామంటూ సిరిసిల్లలో శుక్రవారం కవాతు నిర్వహించారు. జిల్లాలో శనివారం సాయంత్రం నుంచి 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 1500 మందితో ఎన్నికల బందోబస్తు చేపడుతున్నట్లు తెలిపారు. రూట్ అధికారులు పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్‌బాక్స్‌లకు రక్షణ కల్పించాలని, ప్రతీ రూట్ మొబైల్ అధికారి వద్ద అధికారుల నంబర్లు ఉంచుకోవాలన్నారు. రూట్ మొబైల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్‌కు 48 గంటల ముందే ప్రచారం చేయకుండా చూడాలన్నారు. వైన్‌షాపులు, లేట్‌నైట్ దాబాలను మూసివేయించాలని సూచించారు. రెస్టారెంట్లు, లాడ్జీలను తనిఖీ చేసి ఇతర ప్రాంతాల వ్యక్తులు ఉండకుండా చూడాలన్నారు. ట్రెయినీ ఐపీఎస్ రాహుల్‌రెడ్డి, ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు చంద్రశేఖర్‌రెడ్డి, నాగేంద్రచారి మురళీకృష్ణ, సర్వర్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద తిరగొద్దు

ఓటు వేసిన తర్వాత పోలింగ్ కేంద్రాల వద్ద తిరిగితే కేసులు నమోదు చేస్తామని ఎస్పీ అఖిల్‌మహాజన్ హెచ్చరించారు. కోనరావుపేట ఠాణా పరిధిలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సూచనలు చేశారు. సోషల్ మీడియాలో విద్వేషపూరిత, రెచ్చగొట్టే సందేశాలు పోస్టు చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, కోనరావుపేట ఎస్సై ఆంజనేయులు, మాజీ వైస్‌ఎంపీపీ ఎల్లయ్య, సంజీవ్, సుంకరిరెడ్డి పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

చెక్‌పోస్టు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అఖిల్‌మహాజన్ సూచించారు. కరీంనగర్-సిరిసిల్ల ప్రధాన రహదారిలో ఉన్న బోయినపల్లి మండలంలోని కొదురుపాక చెక్‌పోస్టును తనిఖీ చేశారు. చెక్‌పోస్టులోని సిబ్బంది అప్రమత్తంగా ఉంటేనే మద్యం, డబ్బు అక్రమ రవాణా జరుగవన్నారు. బోయినపల్లి మండలం కోరెం, మాన్వాడ, గంభీరావుపేట మండలం ముస్తఫానగర్, ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామాల్లో ఎస్పీ అఖిల్‌మహాజన్ పర్యటించారు. వేములవాడరూరల్ మండలం వట్టెంల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రజలు గుంపులుగా తిరగొద్దని సూచించారు. డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ శ్రీనివాస్, ఎస్సై మారుతి, వేములవాడరూరల్ సీఐ శ్రీనివాస్, బోయినపల్లి ఎస్సై పృథ్వీధర్ తదితరులు ఉన్నారు.

బతుకమ్మ చీరలతో బతుకులేకుండా చేశారు

- నేతన్నల సమస్యలకు బీఆర్‌ఎస్ పాలనే కారణం
- రెండో స్థానం కోసమే బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పోటీ
- బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ ప్రచారం

సిరిసిల్ల/సిరిసిల్లటౌన్/వేములవాడ: వస్త్రపరిశ్రమకు బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చి నేతన్నలకు బతుకు లేకుండా చేశారని, పరిశ్రమకు కోట్ల బకాయిలు పెట్టారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ విమర్శించారు. సిరిసిల్లలోని లహరీ గ్రాండ్ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం నిర్వహించిన సిరిసిల్ల నియోజకవర్గ పోలింగ్ ఏజెంట్ల సమావేశంలో మాట్లాడారు. ప్రతీ కార్యకర్త ఇంటింటికీ తిరిగి మోదీ ప్రధాని కావాలని ప్రచారం చేయాలని కోరారు. సంక్షేమ పథకాల గురించి వివరించి, పువ్వు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించాలని కోరారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లు లోపాయికారి ఒప్పందంతో డబ్బులు పంచి ఎన్నికల్లో గెలవాలని పన్నాగం పన్నుతున్నాయని ఆరోపించారు. ఎవరెన్ని పన్నాగాలు పన్నినా.. ధర్మం కోసం దేశం కోసం ఓటర్లు బీజేపీకి అండగా నిలుస్తున్నారని వివరించారు.

నేతన్నల సమస్యలకు బీఆర్‌ఎస్ కారణం


సిరిసిల్ల మెయిన్ బజారులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బండి సంజయ్‌కుమార్

సిరిసిల్ల నేతకార్మికుల దీనస్థితికి పదేళ్ల కేసీఆర్ పాలన కారణమని, పవర్‌లూమ్ రంగానికి 50 శాతం విద్యుత్ రాయితీ ఎత్తివేశారని, వస్త్రోత్పత్తి ఆర్డర్లకు సంబంధించి రూ.270కోట్లు బకాయిలు పెట్టారని సంజయ్‌కుమార్ గుర్తుచేశారు. మెగా టెక్స్‌టైల్‌పార్క్‌ను వరంగల్ తరలించారని, వర్కర్ టు ఓనర్ పథకాన్ని మధ్యలో వదలేశారన్నారు. సిరిసిల్ల ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా ఉన్న కేటీఆర్ నేతన్నల శాశ్వత ఉపాధికి ఏం చేశారని ప్రశ్నించారు. కేసీఆర్ మళ్లీ నీ భాష, యాసలతో నేతన్నలను మరోసారి మోసం చేయలేవన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ నేతలు పత్తా లేకుండా పోతారన్నారు. సమావేశం అనంతరం గాంధీచౌక్, మెయిన్ బజారులలో ప్రచారం చేశారు. రెడ్డబోయిన గోపి, ఆడెపు రవీందర్, నాగుల శ్రీనివాస్, పత్తిపాక సురేశ్, అన్నల్‌దాస్ వేణు, బర్కం నవీన్ యాదవ్, బర్కం లక్ష్మి పాల్గొన్నారు.

ప్రతీ బూత్‌పై నజర్ పెట్టాలి

పోలింగ్ రోజు ప్రతీ బూత్‌పై నజర్ పెట్టాలని బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ బూత్ కమిటీల ఇన్‌చార్జీలకు సూచించారు. వేములవాడలోని భీమేశ్వర గార్డెన్‌లో నిర్వహించిన అసెంబ్లీ నియోజకవర్గం పోలింగ్ బూత్ ఏజెంట్ల సమావేశంలో మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, నాయకులు వికాస్‌రావు, రేగుల మల్లికార్జున్, మార్త సత్తయ్య, బండ మల్లేశం, కోడిపెల్లి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.